**గిడుగు రామ్మూర్తి పంతులుగారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం**

**26.08.2023**

**నివేదిక**

కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ది. 26.08.2023 నాడు గిడుగు రామ్మూర్తి పంతులుగారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం -వారోత్సవ వేడుకను శనివారం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథి డాక్టర్ నారాయణం సురేష్ బాబు గారు డిప్యూటీ చైర్మన్, కేంద్ర సాహిత్య అకాడమీ, కొత్త ఢిల్లీ వారు మాతృభాష ఆవశ్యకత అను అంశంపై ప్రసంగించారు. విద్యార్థులు మాతృభాషతో మానవ వికాసాన్ని సాధించగలరని అన్నారు. సీబిఎస్ఈ మాతృభాషలో బోధించేందుకు కసరత్తు జరుగుతుందని, తెలుగు భాషా మాధుర్యం అపూర్వమని అన్నారు. దేశంలో ఇతర భాషలకు లేని ఎన్నో ప్రత్యేకతలు తెలుగు భాషకు ఉన్నాయని అన్నారు. మాతృభాషను నిర్లక్ష్యం చేయడం ద్వారా మన వికాసానికి మనమే అడ్డుపడిన వారమవుతున్నామన్నారు. మాతృభాషలో విద్యాబోధనపై కేంద్ర మానవ వనరుల శాఖ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.

సభాధ్యక్షులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ పిఎల్ రమేష్ గారు రష్యా వాళ్లు రష్యాలోనూ, చైనా వాళ్లు చైనాలోనే మాట్లాడతారని అన్నారు. మన బాధని మన మాతృభాషలోని వ్యక్తం చేస్తామని అన్నారు. అమ్మానాన్నను గౌరవించినట్లే అమ్మ భాషలో చక్కగా మాట్లాడాలని అన్నారు.

ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ జేవీ చలపతిరావు గారు వ్యవహరించారు. తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ గారు, డాక్టర్ జి నాగరాజు గారు, శ్రీ ఆర్ జితేంద్ర కుమార్ గారు, డాక్టర్ వెన్నపూస పవన్ కుమార్ రెడ్డి గారు మరియు ఇంటర్మీడియట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి భాగ్య కుమార్ గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రసంగిస్తున్న ముఖ్య అతిథి డాక్టర్ నారాయణం సురేష్ బాబు గారు డిప్యూటీ ఛైర్మన్, కేంద్ర సాహిత్య అకాడమీ, కొత్త ఢిల్లీ





అతిథి ప్రసంగానికి హాజరైన విద్యార్థులు



ముఖ్య అతిథి ని సత్కరిస్తున ఇన్చార్జి ప్రిన్సిపాల్ పిఎల్ రమేష్ గారు మరియు తెలుగు విభాగ అధ్యాపకులు

దూరంగా ఉండవచ్చన్నారు. బాల్య వివాహాలు, వానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృభాషతో మానవ వికాసం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు మాతృభాషతో మానవ వికాసం సాధించగలరని కేంద్ర సాహిత్య అకాడమీ డెప్యూటీ సెక్రటరీ డాక్టర్ నారాయణం సురేష్‌బాబు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణం సురేష్ బాబు మాట్లాడుతూ మాతృభాషను నిర్లక్ష్యం చేయటం ద్వారా మన వికాసానికి మనమే అడ్డుపడిన వారమవుతామన్నారు. మాతృభాషలో విద్యాబోధనపై కేంద్ర మానవ వనరుల శాఖ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. సీబీఎస్ఐ ఇప్పటి వరకూ ఇంగ్లిష్‌లో మాత్రమే బోధన ఉండేదన్నారు. కానీ



మాట్లాడుతున్న డాక్టర్ సురేష్‌బాబు

రానున్న రోజుల్లో మాతృభాషలోనే సీబీఎస్ఈ సిలబస్‌ను మార్పు చేయటానికి కసరత్తు జరుగుతోందన్నారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. భాగ్యకుమార్ పాల్గొన్నారు.

బాధితులు ఇచ్చిన ఫిర్యాదు

# మాతృభాషతోనే మనో వికాసం



**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** విద్యార్థులు మాతృభాషతోనే మనో వికాసాన్ని సాధించగలరని కేంద్ర సాహిత్య అకాడమీ డెప్యూటీ సెక్రటరీ డాక్టర్ నారాయణం సురేష్‌బాబు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం వారోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన డాక్టర్ నారాయణం సురేష్‌బాబు మాట్లాడుతూ తెలుగు భాషా మాధుర్యం అపూర్వమైనదన్నారు. దేశంలోని ఇతర భాషలకు లేని ఎన్నో ప్రత్యేకతలు తెలుగు భాషకు ఉన్నాయన్నారు. మాతృభాషను నిర్లక్ష్యం చేయటం ద్వారా మన వికాసానికి మనమే అడ్డుపడినవారమవుతామన్నారు. మాతృభాషలో విద్యాబోధనపై కేంద్ర మానవ వనరుల శాఖ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. సీబీఎస్ఐ ఇప్పటి వరకూ ఇంగ్లీష్‌లో మాత్రమే బోధన ఉండేదన్నారు. కానీ రానున్న రోజుల్లో మాతృభాషలోనే సీబీఎస్ఈ సిలబస్‌ను మార్పు చేయటానికి కసరత్తు జరుగుతుందన్నారు. అదేవిధంగా బీహార్ వంటి రాష్ట్రంలో ఇప్పటికీ అక్కడి స్థానిక భాషగా ఉన్న మైథిలి భాషలో అక్కడి ప్రజలు మాట్లాడతారని వివరించారు. స్థానిక భాషలో మాట్లాడితే ఆ భాష మరింత వికాసం చెందటంతో పాటుగా మాట్లాడే వారి ఉన్నతికి అండగా నిలుస్తుందన్నారు. మాతృభాషా వికాసానికి గిడుగు రామ్మూర్తి అందించిన చేయూతను సభకు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ మాట్లాడుతూ మానవ వికాసానికి ఆయా మాతృభాషలే సాధానాలన్నారు. అధ్యాపకులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాష అద్భుతమైనదన్నారు. తెలుగు భాషా వికాసానికి అనేక మంది ప్రముఖులు అపూర్వమైన సేవలందించారని వివరించారు. మాతృభాషా వికాసానికి అందరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ జేవీ చలపలిరావు, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరూపించుకోవాలన్నారు.

## మాతృభాషతోనే మనో వికాసం

**-కేంద్ర సాహిత్య అకాడమీ డెప్యూటీ సెక్రటరీ సురేష్‌బాబు**

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** విద్యార్థులు మాతృభాషతోనే మనో వికాసాన్ని సాధించగలరని కేంద్ర సాహిత్య అకాడమీ డెప్యూటీ సెక్రటరీ డాక్టర్ నారాయణం సురేష్‌బాబు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం వారోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణం సురేష్‌బాబు మాట్లాడుతూ తెలుగు భాషా మాధుర్యం అపూర్వమైనదన్నారు. దేశంలోని ఇతర భాషలకు లేని ఎన్నో ప్రత్యేకతలు తెలుగు భాషకు ఉన్నాయన్నారు. మాతృభాషలో విద్యాబోధనపై కేంద్ర మానవ వనరుల శాఖ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. సిబిఎస్ఇ ఇప్పటి వరకు ఇంగ్లీష్‌లో మాత్రమే బోధన ఉండేదన్నారు. కానీ రానున్న రోజుల్లో మాతభాషలోనే సిబిఎస్ఇ సిలబస్‌ను మార్పు చేయటానికి కసరత్తు జరుగుతుందన్నారు. మాతభాషా వికాసానికి గిడుగు రామ్మూర్తి అందించిన చేయూతను సభకు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పిఎల్ రమేష్ మాట్లాడుతూ మానవ వికాసానికి ఆయా మాతభాషలే సాధానాలన్నారు. అధ్యాపకులు డాక్టర్ కప్పగంతు రామకష్ణ మాట్లాడుతూ తెలుగు భాష అద్భుతమైనదన్నారు. తెలుగు భాషా వికాసానికి అనేక మంది ప్రముఖులు అపూర్వమైన సేవలందించారని వివరించారు. మాతభాషా వికాసానికి అందరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.భాగ్యకుమార్, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ జేవీ చలపలిరావు, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.


ISO 9001-2015 CERTIFIED
NAAC 'A' GRADE CYCLE 3
కాకరపర్తి భావనారాయణ కళాశాల
కొత్తపేట, విజయవాడ- 520 001
స్వయంప్రతిపత్తి
SKPVV INSTITUTIONS
గిడుగు రామ్మూర్తి పంతులు గారి
జయంతి సందర్భంగా
తెలుగు భాషా దినోత్సవము
ముఖ్య అతిథి
డా॥ నారాయణం సురేష్ బాబు గారు
డెప్యూటీ సెక్రెటరీ, సాహిత్య అకాడెమీ, న్యూ ఢిల్లీ
సభాధ్యక్షులు
శ్రీ పి.యల్.రమేష్ గారు
ఇన్చార్జి ప్రిన్సిపాల్
తేది. 26-8-2023
శనివారం, ఉ.11:00 గం॥లకు
వేదిక: యూ.జి సెమినార్ హాల్
నిర్వహణ: తెలుగు విభాగము